# భారతదేశం నా మాతృభూమి



**-స్వాతంత్ర్య పోరాటంలో వీరుల చరిత్రను గుర్తుచేసుకుందాం..**
**-వి.ఆర్.పురం యస్.ఐ. గోపాలకృష్ణ**

**వి.ఆర్.పురం, మేజర్ న్యూస్ :** భారత దేశం నామాతృ భూమి,భారతీయులు గర్వంగా చెప్పుకునే రోజు ఆగస్టు 15 అని వరరామచంద్రాపురం యస్.ఐ. గోపాలకృష్ణ స్పష్టం చేశారు. స్వాతంత్ర్యం వచ్చి 75 సంత్సరాలు ఐన సందర్భంగా త్యాగధనుల విశిష్టతను వారి గొప్పతనాన్ని గుర్తు చేసుకోవాలని సూచించారు.1947జులై 22న మన రాజ్యాంగ అసెంబ్లీ, సమావేశంలో భారత జాతీయ పతాకాన్ని ఇప్పుదున్న రూపంకో స్వీకరించారని,యస్.ఐ. గోపాలకృష్ణ తెలియజేశారు.1947 ఆగస్టు 15న 1950 జనవరి26 మధ్య తరువాత రిపబ్లిక్ ఆఫ్ ఇండియా రూపాంతరం చెందిందిన తరువాత నుండి భారత దేశంలో త్రివర్ణం అనే పదం, భారత జాతీయ జెండాను సూచిస్తుందని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఆంధ్రుడైన పింగళి వెంకయ్య త్రివర్ణ పతాకాన్ని రూపకల్పన చేశారని ఆయన గుర్తుచేసుకున్నారు. అజాధీకా అమృత్, స్వర్ణోత్సవాలను ఘనంగా నిర్వహిచేందుకు ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, నాయకులు, ఉద్యోగులు, స్వచ్ఛంధ సంస్థలు ప్రజలు అందరూ ముందుకు రావాలని ఆయన కోరారు.

# మా..మురుగు నీటి సమస్య పరిష్కరించండి ప్రభో..!

**-ఏళ్లు గడుస్తున్న తీరని వెతలు**
**-అధికారుల నిర్లక్ష్య వైఖరి వీడరా...!**

**రాయవరం, మేజర్ న్యూస్ :** ఏళ్ల తరబడి మురుగునీరు పంట కాలువలో కలసీ, వ్యవసాయం చేసే రైతులకు ప్రాణ సంకటంగా మారడం, డ్రైన్లు పొంగి పొర్లి గ్రామ వీధుల్లో ప్రవహించడంతో గ్రామస్తులు నానా అవస్థలు పడుతూ, పలు రోగాల బారిన పడినప్పటికీ ఇవేమీ పట్టనట్టు మొద్దు నిద్రపోతున్న అధికారులకు మెలకువ ఎప్పుడు వస్తుందోనని మండలంలోని మాచవరం గ్రామానికి చెందిన రైతులు, ప్రజలు ఎదురుచూస్తున్నారు. వివరాల్లోకి వెళితే గ్రామంలోని మురుగునీరును పంట కాలువలోకి మళ్ళించారు. అయితే కలుషితమైన నీరు పొలాల్లోకి పరవహించడంతో, వ్యవసాయం చేయడానికి కూలీలు రాక రైతులు పంట పండించేందుకు నానా అవస్థలు పడుతున్నారు. దీంతో పలుమార్లు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ, వారు నిర్లక్ష్య ధోరణితో వ్యవహరించడం వల్ల, కష్టాలు రోజురోజుకు పెరిగిపోయాయి. గ్రామానికి చెందిన రైతు సత్తి సత్యనారాయణ రెడ్డి హైకోర్టు నాశ్రయించారు. ప్రజా కంఠకంగా ఉన్న మురికినీటి సమస్య ను వెంటనే పరిష్కరించాలని అప్పటి కలెక్టర్‌ను కోర్టు ఆదేశించింది. ఈ



నేపథ్యంలో డిపిఓ నాగేశ్వర నాయక్ ల్యాండ్ ను సేకరించి డ్రైన్లు నిర్మించడం కష్టంతో కూడిన పనని, ప్రస్తుత డ్రైనేజీ లకు ఫిల్టర్లు ఏర్పాటు చేస్తే మురుగునీరు మంచినీరుగా మారి కాలవలో కలుస్తుందని లక్షలాది రూపాయలు వెచ్చించి ఫిల్టర్లు ఏర్పాటు చేశారు. అయితే ఆ ఫిల్టర్లు ప్రణాళిక బెడిసి కొట్టి డ్రైన్లు పొంగిపొర్లడంతో, మురుగనీరు, వ్యర్థాలు పంట కాలవలో కలిసిపోవడంతో పాటు ,గ్రామ వీధుల్లో పొంగిపొర్లు తున్నాయి. దీంతో గ్రామస్తుల పరిస్థితి మూలిగే నక్క పై తాటి పండుపడ్డ చందంగా మారి, గ్రామస్తులకు ఉన్న సమస్యలకు బదులు కొత్త సమస్యలు వచ్చి పడ్డాయి. కోర్టు నాశ్రయించిన సత్తి సత్యనారాయణ రెడ్డి, రైతు మేడపాటి బసిరెడ్డి, గ్రామ ఉపసర్పంచ్ పడాల వసంత్ కుమార్ రెడ్డి,వార్డు సభ్యుడు తమలంపూడి సత్యనారాయణ రెడ్డి, వెలగల అచ్యుత రామారెడ్డి, మేడపాటి చంద్రశేఖర్ రెడ్డి, మేడపాటి శ్రీనివాసరెడ్డి, ద్వారంపూడి జగన్నాథం రెడ్డి, కొవ్వూరి నాగ వెంకటరెడ్డి తదితర గ్రామస్తులు మాట్లాడుతూ డ్రైను, మురుగునీటి సమస్యను పరిష్కరిం చేందుకు సుమారు 2 కోట్ల 30 లక్షల రూపాయలు గ్రాంట్ మంజూరైన ప్పటికీ,ల్యాండ్ ఎక్విజేషన్ సమస్యగా మారుతుందని, డ్రైన్లు నిర్మాణ ప్రతిపాదనను పక్కనే పెట్టి, డ్రైన్లకు ఫిల్టర్లు వేస్తే మురుగనీరు శుభ్రపడి స్వచ్ఛమైన నీరు పంట కాలువలో కలుస్తుందని గ్రామస్తులను, కోర్టును అప్పటి డిపిఓ తప్పు ద్రోవ పట్టించారని వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఫిల్టర్ ఏర్పాటుతో గత సమస్య కంటే ప్రస్తుతం మరిన్ని సమ స్యలు అధికంగా ఉత్పన్నమయ్యాయి అని వారు ఆవేదన వ్యక్తం చేస్తు న్నారు. ఇప్పటికైనా అధికారులు మొద్దు నిద్రను వీడి ప్రజలు ఎదుర్కొం టున్న సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని వారు డిమాండ్ చేశారు.



ఎగిరింది విజయ పతాకం,
తాకింది ప్రజల చిరు దరహాసం.
ఆంధ్రుల గుండెల్లో తొలగింది భారం,
పరుగిడింది స్వేచ్ఛ స్వరాజ్యం.
డెబ్బది అయిదు వసంతాల నా రాజ్యం,
ముందుకు వేసింది
మరో విజయ సంవత్సరం.
జగనన్న పాలనలో రూపొందింది నూతన
శకం,
పేదల ఇంట చిమ్మింది వెలుగు వసంతం.
ముందడుగు వేసింది జగన్ సంకల్పం,
అదే మన రాష్ట్ర ప్రగతి పథం.
సాగాలి మన జగన్ ఆశయ శౌదం,
అదే మన అందరి పాలిట వరం.

రచన... కన్నూరి సతీష్ బాబు, టీచర్, ప్రభుత్వ ఉన్నత పాఠశాల, సీతానగరం,తూర్పు గోదావరి జిల్లా

## ఆజాదీకా అమృత్ మహోత్సవాలు



**ప్రత్తిపాడు, మేజర్ న్యూస్ :** ఆజాదీకా అమృత్ మహోత్సవాలలో భాగంగా హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో జరిగిన కార్యక్రమ ంలో ప్రతి ఇంటికి జాతీయ జెండాను బిజెపి నాయకులు పంపిణీ చేశారు.ప్రత్తిపాడు మండలం ఉత్తర కంచి గ్రామంలో ఆదివారం జరిగిన ఈ కార్యక్రమంలో ప్రత్తిపాడు బిజెపి మండల అధ్యక్షుడు జి.రాజాబాబు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిం చారు. నియోజకవర్గంలో ప్రతిపాడు మండలంలో ఉత్తరకంచిలో ప్రత్తిపాడు బి.జే.పి మండల అద్యక్షులు గున్నాబత్తుల రాజుబాబు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ దేశభక్తితో మెలగాలని ప్రతి వెంట జాతీయ జెండా ఎగరవేయాలని జై భారత్ మాతాకీ అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కూరాకుల రాజా,శక్తి కేంద్ర ఇంచా ర్జిలు ఎరకంఅప్పారావు,అజ్జరపుబుల్లియ్య,అభిమానులు పాల్గొన్నారు.

## బుల్లితెర ఆర్టిస్టు కృష్ణారెడ్డి సురుచిలో సందండి చేసినారు





**కాకినాడ, మేజర్ న్యూస్ :**ముద్ద మందారం , బంగారు పంజరం సీరియల్స్‌లో నటించినబుల్లితెర ఆర్టిస్ కృష్ణా రెడ్డి సొంత గ్రామం రామవరంలో ఒక ప్రైవేట్ కార్యక్రమంలో పాల్గొని తిరిగి ప్రయా ణంలో హైదరాబాద్ వెళుతూ మార్గ మధ్యలో తాపేశ్వరం సురుచిని సందర్శించినారు. ఆయనకి పిఆర్ఓ వర్మ స్వాగతం పలి కి ఆజాది కా అమృత్ మహోత్సవలో భాగంగా జాతీయ జెండా అందజేసి నారు.కృష్ణా రెడ్డి మాట్లాడుతూ 75 సంవత్సరాలు పూర్త యిన సంధర్భంగా దేశమంతా ఆజాదీకఅమృత్ మహోత్సవం ఘనంగా జరుపుకుంటున్నారని,అందులో భాగంగా ఈరోజు సురుచిలో జాతీ య జెండా అందుకోవడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు

## సిఎస్ఆర్ కింద రూ.7లక్షల విలువైన కిరాణా కిట్లు పంపిణీ



**అల్లవరం, మేజర్ న్యూస్ :** అమలాపురం జూనియర్ చాంబర్ ఇంటర్నేషనల్ (జెసిఐ) ఆధ్వర్యంలో నెస్ట్ లే కంపెనీ సిఎస్ఆర్ కింద రూ.7లక్షల విలువైన కిరాణా కిట్లు బోడసకుర్రు,గోపాయిలంక గ్రామాల్లో వరద బాధితులకు పంపిణీ చేసారు. బోడసకుర్రు పల్లిపాలెం మాంకాలమ్మ గుడి వద్ద 500 కుటుంబాలకు, గోపాయిలంకలో 150 కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.1000 విలువైన కిట్లు పంపిణీ చేయిట జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జెసి ఐ రాష్ట్ర అధ్యక్షులు అనిరుద్ శిష్ట, ఆడిషనల్ డైరెక్టర్ హర్షవర్ధన్ రెడ్డి, సి.ఎస్.ఆర్ కో ఆర్డినేటర్ వశీమ్ జెడ్. వి. పి శ్రీరామ్ వాడ్రేవు,ప్రెసిడెంట్ మాకిరెడ్డి మనోజ్,అల్లవరం తహశీల్దార్ ప్రసాద్ , మాకిరెడ్డి వి.ఎన్.ఎస్.పూర్ణిమ శ్రీవాణి, రొక్కాల విజయలక్ష్మి,చింతా శ్రీనివాస్,ఓలేటి పరమేష్, ముత్యాల బాబి, కాలాడి నాగరాజు,సింగంశెట్టి దుర్గాశ్రీను, చిట్నీడి శ్రీదేవి శ్రీనివాస్, వడ్డి గంగాభవాని మొదలైన వారు పాల్గొన్నారు.

## ఆవిరి కుడుముతో జాతీయ జెండా



**అనపర్తి, మేజర్ న్యూస్ :** కుక్క పిల్ల, అగ్గిపుల్ల, సబ్బు బిళ్ళ కాదేది కవితకనర్హం అని శ్రీశ్రీ చెప్పినట్టు.. సృజనాత్మకతకు ఎల్లలు లేవని నిరూపించారు అనపర్తికి చెందిన గృహిణి గుడిమెట్ల వరలక్ష్మి. 75 సంవత్సరాల తిరంగా ఉత్సవ్ సందర్భంగా ప్రధాని మోదీ ఇచ్చిన పిలుపు మేరకు జాతీయ పతకం పై వున్న మక్కువతో తనకి ఉన్న ఆలోచనలతో సృజనాత్మకంగా ప్రయత్ని ంచి జాతీయ జెండాను రూపొందించి ఔరా అనిపించారు. ఇంతకీ ఆమె జాతీయ జెండాను ఎక్కడ రూపొందించారో తెలుసా? ఇంటిలో గ్యాస్ స్టవ్ పై ఆవిరి కుడుం వేసి దానిపై జాతెయ జెండా వచ్చేలా ప్లాన్ చేసి అద్భుతంగా తయారు చేసి చూపించారు. తన దేశభక్తిని చాటుకున్నారు. ఈ జాతీయ జెండా తయారీలో ఇడ్లీ పిండి, క్యారెట్, పాలకూర, బాదంపప్పు, లవంగాలు తదితర వాటిని ఉపయోగించారు. చూసిన వారందరూ వరలక్ష్మి దేశ భక్తిని కొనియాడుతున్నారు. అసలు మూడు రంగులు ఎలా తీసుకువ చ్చారోనని ఆసక్తిగా తెలుసుకుంటున్నారు.

## 5కె రన్‌ను ప్రారంభించిన జెఎన్‌టియుకె వీసీ







**కాకినాడ, మేజర్ న్యూస్ :** భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఆజాద్ కా అమృత్ మహోత్సవ్ వేడుకలను పురస్కరించుకుని ఈ నెల 13వ తేదీ నుండి 15వ తేదీ వరకు నిర్వహించనున్న హర్ ఘర్ తిరంగా కార్యక్రమాలలో భాగంగా ఆదివారం ఉదయం జెఎన్‌టియుకె ఎన్ఎస్ఎస్ విభాగం వారి ఆధ్వర్యంలో విద్యార్థులకు జెఎన్‌టియుకె స్టేడియం వద్ద హర్ ఘర్ తిరంగా రన్ (5కె రన్) నిర్వహించారు. జెఎన్‌టియుకె ఉపకులపతి ప్రొ.జివిఆర్.ప్రసాదరాజు గారు ముఖ్యఅతిథిగా విచ్చేసి 5కె రన్‌ను జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమానికి జెఎన్‌టియుకె ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ డా.జి.శ్యామ్ కుమార్ అధ్యక్షత వహించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఉపకులపతి ప్రొ.జివిఆర్.ప్రసాదరాజు గారు మాట్లాడుతూ విద్యార్థులకు జాతీయతా భావాన్ని, దేశభక్తిని పెంపొందించే విధంగా హర్ ఘర్ తిరంగా రన్ (5కె రన్) కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. ఈ కార్యక్రమం వలన విద్యార్థుల్లో సమైక్య భావం, సేవా తత్పరత అలవడుతుందన్నారు. విద్యార్థులు వర్షాన్ని సైతం లెక్కచేయకుండా 5కె రన్ కార్యక్రమంలో పాల్గొనడం అభినందనీయమన్నారు. జెఎన్‌టియుకె స్టేడియం వద్ద మొదలైన 5కె రన్ కార్యక్రమం ఐఎంఎ హాలు, ఆర్ఎంసి స్టేడియం, రిజర్వ్ లైన్ మీదుగా భానుగుడి జంక్షన్‌కు చేరుకుని, అక్కడి నుండి బయలుదేరి నాగమల్లి తోట జంక్షన్ మీదుగా జెఎన్‌టియుకె స్టేడియం వద్దకు చేరుకుందని జెఎన్‌టియుకె ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ డా.జి.శ్యామ్‌కుమార్ తెలిపారు. ఈ 5కె రన్‌లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు ఈనెల 15వ తేదీ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో అతిథుల చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జెఎన్‌టియుకె రిజిస్ట్రార్ ప్రొ.ఎల్.సుమలత, డిఇ ప్రొ.బి.బాలకృష్ణ, స్కూల్ ఆఫ్ ఫుడ్ టెక్నాలజీ విభాగాధిపతి డా.ఎం.రమేష్, లైబ్రేరియన్ డా.బిఆర్.దొరస్వామినాయక్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్‌లు, ఫిజికల్ డైరెక్టర్‌లు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, ఎన్‌సిసి క్యాడెట్స్, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## దేశ ఔన్నత్యాన్ని కాపాడేందుకు ప్రతి ఒక్కరు ముందడుగు వెయ్యాలి..

**-కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జాతీయ జెండాల పంపిణీ...**



**ప్రత్తిపాడు, మేజర్ న్యూస్ :** దేశానికి స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలకు సందర్భంగా ప్రత్తిపాడు నియోజవర్గం ప్రత్తిపాడు గ్రామంలో గల అంబేద్కర్ కళామందిర్ వద్ద ప్రత్తిపాడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఉమ్మిడి వెంకట్రావు ఆధ్వర్యంలో జాతీయ జెండాలో పంపిణీ కార్యక్రమం భారీ ఎత్తున నిర్వహించారు. దేశ ఔన్నత్యాన్ని కాపాడేందుకు ప్రతి ఒక్కరు ముందడుగు వేయాలని దేశభక్తి భావాన్ని పెంపొందించుకోవాలని వెంకటరావు పిలుపునిచ్చారు. రాజ్యాంగంలోని భారతదేశానికి పౌరుహక్కులు అన్నీ కూడా సర్వ మతాల సమ్మేళనం కుల మతాలు కతీతంగా అందరూ పరిరక్షించాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ స్వతంత్ర దినోత్సవం వేడుకలు పురస్కరించుకొని జాతీయ సమైక్య భావన పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. ప్రజలంతా సుఖసంతోషాలతో స్వతంత్ర దినోత్సవ వేడుకలను జరపాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిసిసి మెంబర్ ధర్నాలకోట శ్రీను, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు దాసరి సత్తిబాబు, నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ శక్తి కోఆర్డినేటర్ ఉమ్మిడి సురేష్, ఏలేశ్వరం టౌన్ అధ్యక్షులు పాతాబత్తుల పెద్దబాబు, శ్యములు తదితరులు పాల్గొన్నారు.

## అన్నదానంలో పాల్గొన్న ఎమ్మెల్యే చినరాజప్ప, హౌసింగ్ కార్పోరేషన్ చైర్మన్ దవులూరి



**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** పెద్దాపురం పట్టణంలో వేంచేసియున్న శ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారి దేవస్థానం నందు అషాఢ మాస జాతర మహోత్సవాలు పురస్కరించుకుని, అనంతరం నిర్వహించే అన్నదాన కార్యక్రమం దేవస్థాన అసిస్టెంట్ కమీషనర్ మరియు కార్యనిర్వాహణాధికారి సిహెచ్.రామ్మోహనరావు, దేవస్థాన చైర్మన్ చింతపల్లి బ్రహ్మాజీల ఆధ్వర్యంలో ఆదివారం అన్నదానం దేవస్థాన కళ్యాణ మండపం నందు నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఎమ్మెల్యే చినరాజప్ప, రాష్ట్ర హౌసింగ్ కార్పోరేషన్ చైర్మన్, పెద్దాపురం నియోజకవర్గ వైసిపి ఇన్‌చార్జి దవులూరి దొరబాబు, మున్సిపల్ చైర్‌పర్సన్ బొడ్డు తులసి మంగతాయారు ప్రకాష్, వైస్‌ఛైర్మన్ నెక్కంటి సాయిప్రసాద్, జడ్పిటిసి గవరసాన సూరిబాబులు పాల్గొని అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మరిడమ్మ తల్లి అందరిని చల్లాగా చూడాలని కోరారు. పలువురు భక్తులు ఈ అన్నదానంలో పాల్గొని అమ్మవారి ప్రసాదం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పలువురు వైసిపి నాయకులు పుప్పాల సత్తిబాబు, చింతా శ్రీనివాసరావు, కార్యకర్తలు, వేదపండితులు ఐ.వి.ప్రసాదశర్మ, సిహెచ్.హరిగోపాలశర్మ, ఎన్.వి.శాస్త్రి, ఆసాదులు రాయ రామచంద్రప్రసాద్, రాయ విజయ్‌కుమార్, రాయ మధు, సిబ్బంది కె.వి.డి.ప్రసాద్, వరహాలు, క్రాంతివీర్, లోవ, సురేష్, శివ, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సత్య దేవా నర్సరీలో పంద్రాగస్టు వేడుకలు..

**-ఆకట్టుకున్న వేలాది మెక్కల కూర్పు.**



**రాజమహేంద్రవరం రూరల్, మేజర్ న్యూస్ :** కడియం ఖండాంతర ఖ్యాతి గడించిన కడియం విరి వనాల్లో స్వతంత్ర దినోత్సవ వేడుకలు అంబరాన్నంటాయి. వివిధ ప్రత్యేక సందర్భాల్లో మొక్కలతో సందేశాత్మక ఆకృతులను ఏర్పాటు చేసే కడియపులంక శ్రీ సత్య దేవా నర్సరీ ఈ ఏడాది కూడా స్వతంత్ర దినోత్సవ వన కుర్పులో అగ్రగామిగా నిలిచింది. వివిధ రకాల బోర్డర్ మొక్కలతో స్వతంత్ర దినోత్సవానికి స్వాగతం పలుకుతూ నర్సరీ రైతులు మొక్కలతో ఆకృతి రూపొందించారు. హర్ ఘర్ తిరంగా.. ఆజాదీ కా అమృత్ మహోత్సవ్..75 వసంతాల జాతీయ జెండాతో కూడిన పౌరుడు ఆకృతిని మొక్కల కూర్పులో అద్భుతంగా తీర్చిదిద్దారు. అలానే పర్యావరణం పై అవగాహన కల్పించేందుకే మొక్కలతో ఇటువంటి విభిన్న ఆకృతులను ఏర్పాటు చేయడం జరుగుతుందని నర్సరీ రైతులు పుల్లా చంటియ్య, పెద సత్యనారాయణలు తెలిపారు. ఈ అందమైన ఆకృతులను వీక్షించేందుకు ప్రకృతి ప్రేమికులు పెద్ద ఎత్తున శ్రీ సత్యదేవ నర్సరీకి తరలివస్తున్నారు.

## చంద్రబాబుకు రాఖీ కట్టిన సర్పంచ్ శాంతకుమారి



**అంబాజీపేట, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని అయన స్వగృహంలో మాచవరం సర్పంచ్ నాగాబత్తుల శాంతకుమారి సుబ్బారావు దంపతులు మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం సర్పంచ్ చంద్రబాబు చేతికి రాఖీ కట్టి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్బంగా నాగాబత్తుల సాహెబ్ ఛారిటబుల్ ట్రస్ట్ ద్వారా చేస్తున్న సేవా కార్యక్రమాలను చంద్రబాబునాయుడు ట్రస్ట్ చైర్మన్ మండల తెలుగుదేశం పార్టీ మండలం ఎస్సీ సెల్ అధ్యక్షులు నాగాబత్తుల వెంకట సుబ్బారావు తెలిపారు. ఈ సందర్బంగా సుబ్బారావు చేస్తున్న సేవా కార్యక్రమాలను అయన అభినందించారు.

## విలన్‌గా కనిపించనున్న సంగీత దర్శకులు "కోటి"



**రాజమహేంద్రవరం రూరల్, మేజర్ న్యూస్ :** తెలుగు, కన్నడ, తమిళ భాషలలో సుమారు 500 సినిమాలకు సంగీత దర్శకత్వం వహించి ఎంతో గుర్తింపు పొందిన కోటి విలన్ పాత్రలో సినిమాలో నటిస్తున్నారంటే ఆశ్చర్యం కలగక మానదు. కాని అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండలం చొప్పెల్లకు చెందిన సంకర బ్రదర్స్ బ్యానర్‌పై నిర్మిస్తున్న "పగ పగ పగ" సినిమాలో ఈయన విలన్ పాత్ర పోషిస్తున్నారు. కోటి విలన్ పాత్రకు సంబంధించిన ఫస్ట్ లుక్ పోస్టర్‌ను ప్రముఖ దర్శకులు మెహర్ రమేష్ శుక్రవారం విడుదల చేశారు.

చొప్పెల్లకే చెందిన అభిలాష్ సుంకర,దీపిక ఆరాధ్య హీరో హీరోయిన్ లుగా నటిస్తున్న క్రైమ్ యాక్షన్ త్రిల్లర్ గా ఈ సినిమా మరి కొద్ది రోజుల్లో విడుదుల కానుంది. రవి శ్రీ దుర్గాప్రసాద్ దర్శకత్వంలో సత్యనారాయణ సుంకర ఈ చిత్రాన్ని రూపొందిం చారు. ఈ సినిమాలో బెనర్జీ, జీవీ.కె. నాయుడు, కరాటే కళ్యాణి, భరణి శంకర్, రాహుల్ హరిచంద్ర, సంపత్, జబర్దస్త్ వాసు వంటి వారు ముఖ్యపాత్రల్లో నటిస్తున్నారని నిర్మాత సత్యనారాయణ సుంకర ఈ సందర్భంగా స్థానిక విలేకర్లకు తెలియజేశారు

# అవయవదానంతో నిత్యస్మరణీయులు



**కాకినాడ, మేజర్ న్యూస్ :** బ్రెయిన్ డెడ్ అయిన వారి శరీరం నుంచి సేకరించిన అవయవాలను వాటి లోపాలతో బాధపడుతున్న రోగులకు అమర్చడం వలన దాదాపు ఎనిమిది కుటుంబాలు నిత్యం స్మరిస్తూ ఉంటాయని డాక్టర్ అడ్డాల సత్యనారాయణ పేర్కొన్నారు. సర్పవరం జంక్షన్‌లో బోట్ క్లబ్ వాకర్స్ సంఘం ఆధ్వర్యంలో ప్రపంచ అవయవ దాన దినోత్సవం పురస్కరించుకుని జరిగిన అవగాహన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ఆధునిక వైద్యశాస్త్రం సాధించిన అద్భుతాలలో అవయవ మార్పిడి ఒకటన్నారు. బ్రెయిన్ డెడ్ అయిన వ్యక్తి మరణించినా అతని అవయవాలు వాటి లోపాలతో బాధపడుతున్న రోగులకు అమర్చి మసకబారుతున్న వారి జీవితాలలో కొత్త వెలుగులు చిందించే మహత్తర కార్యమని అన్నారు. అవయవదానంపై అవగాహన పెంచుకొని తప్పని పరిస్థితుల్లో అవయవదానానికి ముందుకు రావాలని డాక్టర్ అడ్డాల తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది యనమల రామం, అదబాల రత్న ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# కళ్ళేపల్లి సుబ్బరాజుకు టిడిపి రాష్ట్ర స్థాయి పదవి



**అయినవిల్లి, మేజర్ న్యూస్:** మండలంలోని నేదునూరుకు చెందిన టిడిపి సీనియర్ నేత, ఎంపిటిసి కళ్ళేపల్లి వెంకట సుబ్బరాజు తెలుగుదేశం పార్టీ విభిన్న ప్రతిభావంతుల విభాగం రాష్ట్ర కమిటీ కార్యనిర్వాహక కార్యదర్శిగా నియమితులయ్యారు. తన నియామకానికి కృషిచేసిన టిడిపి అమలా పురం పార్లమెంట్ అధ్యక్షురాలు రెడ్డి అనంతకుమారి, శాసనమండలి మాజీ డిప్యూటీ చైర్మన్ రెడ్డి సుబ్రమణ్యం, మండల టిడిపి అధ్యక్షుడు చిట్టూరి శ్రీనివాస్, తదితర పార్టీ నాయకులకు ఈ సందర్భంగా వెంకట సుబ్బరాజు కృతజ్ఞతలు తెలిపారు.







# ఆదిత్య మహిళా కళాశాలలో అజాదికా అమృత మహోత్సవం

**కాకినాడ,మేజర్‌న్యూస్ :** స్థానిక సాంబమూర్తినగర్ ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాలలో ఆజాదికాఅమృత్‌మహోత్సవ్‌లో భాగంగా విశ్వ విద్యాలయ ఆదేశాల మేరకు ఎన్.ఎస్.ఎస్ ఆధ్వర్యంలో 75వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారని కళాశాల ప్రిన్సిపాల్ కె.కరుణ తెలియచేసారు. ఈ సందర్భంగా ఆదిత్య డిగ్రీ మరియు పి.జీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డా॥ బి.యి.వి.ఎల్. నాయుడు మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య ఉద్యమం చరిత్రలో ఒక అద్వితీయమైన ఘట్టం. ఎందరో మహానుభావులు అందరినీ స్మరించుకొని, వారిని ఆదర్శంగా తీసుకోవాలని, విద్యార్థులందరు దేశం పట్ల ప్రేమను కలిగి ఉండాలని, జాతీయతా భావాలను పెంపొందించుకోవాలని తెలియజేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ కె.కరుణ మాట్లాడుతూ ఆజాదికా అమృత్ మహోత్సవ్ కార్యక్రమాలుకళాశాలలోఘనంగా జరుగుతున్నాయని వ్యాసరచన, వక్తృత్వం, స్వాతంత్ర్య సమర యోధులకు సంబంధించి ఫోటోల ఎగ్జిబిషన్, సాంస్కృతిక కార్యక్రమాలు, ర్యాలీ వంటివి నిర్వహించారని, వీటి వలన పిల్లల్లో పోటీతత్వం పెరుగుతుందని తెలియజేశారు. ఈసందర్భంగా కళాశాల వైస్‌ప్రిన్సిపాల్ జి.నాగ శ్రీకాంత్ మాట్లాడుతూ 75 ఏళ్ళ స్వతంత్ర భారతదేశ గొప్పతనం తెలిసేలా కార్యక్రమాలు నిర్వహించామని, విద్యార్థులు అందరూ కూడా పాల్గొని పోటీలలో విజేతలుగా నిలవడం అభినందనీయమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల జాతీయ సేవా పథక కార్య నిర్వహణ అధికారులు కుమారి. ఎన్.హేమశ్రీ, పి.సాయి కుమార్, కళాశాల వ్యాయామ ఉపాధ్యాయురాలు ఎన్.సత్యవతి మరియు ఇతర అధ్యాపకులు, అధ్యాపకేతర బృందం, అధిక సంఖ్యలో విద్యార్థినీలు పాల్గొన్నారు.

## ప్రజాసేవ చేయడంలో టీడీపీ ముందు ఉంటుంది

-పుట్టి రమేష్ బాబు



**ఎటపాక, మేజర్ న్యూస్ :** ప్రజలకు సేవ చేయడంలో తెలుగుదేశం పార్టీ ముందు వుంటుందని,ప్రజా సంక్షేమమే టీడీపీ లక్ష్యంగా పని చేస్తుందని టీడీపీ ఎటపాక మండల అధ్యక్షులు పుట్టి రమేష్ బాబు అన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం నెల్లిపాక గ్రామంలో గోదావరి ప్రవాహం వలన పశువులు మేత లేక అల్లాడుతున్నాయి.ఆ విషయాన్ని రాంగోపాలపురం వాస్తవ్యులు అయిన మళ్ళెం పాటి వీరభద్రరావు దృష్టికి టీడీపీ ఎటపాక మండల అధ్యక్షులు పుట్టి రమేష్ బాబు తీసుకెళ్లగా ఆయన వెంటనే స్పందించి ట్రాక్టర్ ట్రక్కు మేతను అందించగా, ఆ గడ్డిని పుట్టి రమేష్ బాబు పశువులు ఉన్న ప్రతి ఒక్కరికి ఆదివారం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోదావరి వరద కారణంగా ఎంతో మంది నిరాశ్రయులయ్యారని,వారిని ఆదుకోవడంలో వైసీపీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, అదే వరదల సమయంలో మా నాయకుడు చంద్రబాబు నాయుడు వరద బాధితులను పరామర్శించారని,వారికి నిత్య అవసర వస్తువులను పలు స్వచ్ఛంద సంస్థల ద్వారా అందించిన ఘనత టీడీపీ పార్టీదే అని ఆయన అన్నారు.తెలుగుదేశం పార్టీ ప్రజా సేవ చేయడానికి ఎప్పుడు ముందే వుంటుందని,టీడీపీ ప్రజా పార్టీ అని,ముంపు మండలాల ప్రజలకు టీడీపీ పార్టీ అండగా ఉంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నెల్లిపాక గ్రామ కమిటీ అధ్యక్షులు ఏలూరి వెంకన్న మరియు కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ



**కాకినాడ, మేజర్ న్యూస్ :** ఆజాది కా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో బైక్ ర్యాలీని నిర్వహించినట్లు కాకినాడ రీజీయన్ రీజనల్ సెక్రటరీ లక్ష్మీ తెలిపారు. కాకినాడ జె.ఎన్.టి.యు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ వద్ద నుండి ఆజాది కాఅమృత్ మహోత్సవ్‌లో భాగంగా ఎస్.బి.ఐ. సిబ్బంది ర్యాలీని నిర్వహించారు. ర్యాలీనీ కాకినాడ రీజయన్ రీజనల్ సెక్రటరీ లక్ష్మీ జెండా ఊపి ప్రారంబించారు. ర్యాలీ జె.ఎన్.టి.యు.కె. నుండి ఆర్.ఎం.సి. ఎస్.పి. ఆఫీసు, భాను గుడి సెంటర్, ఓవర్ బ్రిడ్జి, టూటౌన్ మెయిన్రోడ్ మీదుగా ఎస్.బి.ఐ. మెయిన్ బ్రాంచ్ వరకు సాగింది.ఈ సందర్భంగా కాకి నాడ రీజియన్ రీజనల్ సెక్రటరీ లక్ష్మీ మాట్లాడుతూ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్టాఫ్ యూనియన్ అమరావతి సర్కిల్ ప్రదాన కార్యదర్శి కామ్రేడ్ చంద్రశేఖర్ పిలుపు మేరకు బైక్ ర్యాలీని నిర్వహించినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో లేడీస్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎస్.దుర్గాభవాని, రామ్మోహనరావు, నవీన్ కుమార్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అదికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## జాతీయ మెగా లోక్ అదాలత్‌లో 8,752 కేసుల పరిష్కారం : ఎస్పీ



**కాకినాడ, మేజర్ న్యూస్:**లోక్ అదాలత్ ద్వారా న్యాయస్థానంలో ఫిర్యాదుదారుకి మరియు కక్షిదారులకు 8,752 కేసుల నుంచి ఉపశమనం కలిగించినట్లు జిల్లా ఎస్పీ ఎమ్.రవీంద్రనాథ్ బాబు వెల్లడించారు.

శనివారం న్యాయస్థానం నిర్వహించిన మెగా లోక్ అదాలత్‌లో జిల్లా ఎస్పీ.రవీంద్రనాథ్ బాబు ఆదేశాల మేరకు అధికారులు మరియు సిబ్బంది కలిసి కాకినాడ జిల్లాలో వివిధ కేసులయిన ఐ.పి.సి. కేసులు %--%637, స్పెషల్ యాక్ట్ కేసులు- 118 మరియు పెట్టి కేసులు- 7,997 మొత్తం 8,752 కేసులు, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో మొత్తం 18667 కేసులలో పరిష్కారం చూపి రాష్ట్రంలోనే ద్వితీయ స్థానంలో నిలవడం జరిగిందన్నారు.

ఈ జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని ముందు నుంచి అన్ని పోలీస్ స్టేషన్‌లో అధికారులను అప్రమత్తం చేసి వారి చేత వారి పోలీస్ స్టేషన్లలో కొట్లాట కేసులు, కుటుంబ తగాదా కేసులు ఇంకా ఇతర రాజీ పడదగ్గ కేసులును గుర్తించి ఫిర్యాదుదారులకి మరియు కక్షి దారులకి నోటీసులు అందజేసి వారిని న్యాయస్థానంలో రాజీపడే విధంగా, ప్రతి స్టేషన్ అధికారిని పర్యవేక్షిస్తూ వారికి సూచనలు చేస్తూ జిల్లాలో ఎక్కువ కేసులు న్యాయస్థానంలో రాజీ అయ్యే విధంగా చర్యలు తీసుకోవడం జరిగింది.

ఈ కేసులలో కక్షిదారులు, ఫిర్యాదుదారులను,ఇరువర్గాల సభ్యులను సమన్వయం చేసుకుంటూ వారితో మాట్లాడి వారి యొక్క కేసులను ఈ లోక్ అదాలత్ కార్యక్రమం ద్వారా అత్యధిక సంఖ్యలో పరిష్కారం చూపే విధంగా కృషి చేసి రాష్ట్రంలోనే ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో ద్వితీయ స్థానంలో నిలిపిన పోలీసు అధికారులు మరియు సిబ్బందిని జిల్లా ఎస్పీ రవీంద్రనాథ్ బాబు అభినందించారు.

# లయన్స్ ఎలైట్ ఆధ్వర్యంలో ఘనంగా తిరంగా ర్యాలీ



**కాకినాడ, మేజర్ న్యూస్ :** లయన్స్ ఎలైట్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన తిరంగా ర్యాలీకి ఐపిడిజి ముంజులూరి విశ్వేశ్వరరావు స్థానిక రాజా టాంక్ ప్రధాన ద్వారం వద్ద జండా ఊపి ప్రారంభించారు. ఆదివారం ఉదయం జరిగిన కార్యక్రమంలో క్లబ్ సభ్యులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ తిరంగా ర్యాలీ ద్వారా భారతీయులలో జాతీయతా భావం పెంపొందించడమే కాక దేశభక్తికి ఏవిధమైన సేవలు అందించాలన్న అంశంపై ప్రతి ఒక్కరూ పునరాలోచిస్తున్నారని చెప్పారు. లయన్స్ ఎలైట్ క్లబ్ కార్యదర్శి, విశ్రాంత ఆర్మీ అధికారి పిరాడి మంగరాజు మాట్లాడుతూ ఘర్ ఘర్ కా తిరంగా నినాదాన్ని భారత ప్రధాని మోదీ ప్రవేశపెట్టడం ద్వారా జాతీయతా భావం నింపుకున్న తమవంటి వారికి ఎంతో ఆనందాన్ని కలిగించడమే కాక జాతీయ పతాక ఖ్యాతిని గౌరవాన్ని పెంపొందించే విధంగా మూడు రోజులపాటు ప్రతి ఇంటిపైనా ఎగురవెయ్యాలన్న నిర్ణయం భారతదేశ గౌరవాన్ని ప్రపంచ దేశాలలో చాటి చెప్పే విధంగా ఉందన్నారు. జాతీయ పతాకం అనేక మెడల్స్ ద్వారా తమ హృదయం పై అలంకరిచుకోవడం ఎంతో గౌరవంగా భావిస్తామని, అటువంటిది ఉత్సవంగానూ వేడుకగానూ ప్రజలచేత జరిపించాలన్న నిర్ణయం త్రిదళాధిపతుల ప్రస్తుత పూర్వ అధికారులలో ఎంతో ఆనందం కలిగిస్తోందన్నారు. ఈ సందర్భంగా భారీ సంఖ్యలో జాతీయ పతాకాలను ఐపిడిజి విశ్వేశ్వరరావు చేతుల మీదుగా రాజా టాంక్ వాకర్స్ అందరికీ పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ ర్యాలీలో లియో క్లబ్‌లకు చెందిన వంద మందికి పైగా సభ్యులు పాల్గొనడం ద్వారా యువతలో మరింతగా జాతీయతా భావం పెంపొందించేందుకు అవకాశం కలిగిందన్నారు.

కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు కటకం శ్రీనివాస్, స్టార్స్ క్లబ్ మూర్తి, శ్రీనివాస్, ఎలైట్ క్లబ్ రవిశంకర్‌తో పాటు కొమరిగిరి మార్వెల్స్ లియో క్లబ్, కత్తిపూడి రోవర్స్ లియో క్లబ్, కాజులూరు రైజర్స్ లియో క్లబ్, ఎర్రవరం లియో క్లబ్ సభ్యులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## అయినవిల్లిలో ఉచిత వైద్య శిబిరం



**అయినవిల్లి, మేజర్ న్యూస్ :** అయినవిల్లి గ్రామ పంచాయితీ కార్యాలయం వద్ద అమలాపురం అశ్విన్ చిన్న పిల్లల హాస్పిటల్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంను ఆ గ్రామ సర్పంచ్ కాకర శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి గన్నవరపు శ్రీనివాస్, వైస్ ఎంపీపీ బయ్యా చినబాబు, వెలువల పల్లి సర్పంచ్ బొంతు మణి శ్రీనివాస్ హాస్పిటల్, పంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఆవులతో వాహనదారులకు ఇబ్బందులు



**గోకవరం, మేజర్ న్యూస్:** పలుచోట్ల ఆవుల మంద ఎక్కువగా ఉండడంతో బహిరంగంగానే రోడ్లపై తిరుగుతున్న యజమానులు పట్టించుకోవడం లేదు గ్రామస్తులు అన్నారు. ప్రతిరోజు సాయంత్రం సమయాల్లో ఆవులమంద రోడ్లపై తిరగడంతో అటు వాహనదారులు ఇటు బాటసారులు ఇబ్బందులకు గురవుతున్నారు.రోడ్లపై వ్యాపారం చేసుకునే వ్యాపారస్తుల దుకాణాలపై వెళ్లి తమ కూరగాయలను, అరటి పండ్లను తినేస్తున్నాయని అలాగే ఆకు కూరాలను పాడు చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు వీటిపై దృష్టి పెట్టి ఆవులను రోడ్లపై తిరగకుండా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు అధికారులను కోరుతున్నారు.

# స్వాతంత్ర్య పోరాట ఆకాంక్షలు నెరవేరాలి...

**భవిష్యత్తు నిర్మించాలంటే చరిత్ర తెలుసుకోవాలి...**
**ఆర్థిక, సామాజిక సమానత్వం సాధించాలి...**
**భారత రాజ్యాంగ వెలుగులో పయనించాలి...**
**ఆర్.వి.ఎన్. స్టడీ సర్కిల్ సదస్సులో**
**ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం అధ్యక్షులు వి. కృష్ణయ్య...**



**కాకినాడ, మేజర్ న్యూస్ ఆగస్టు 14:** భారత స్వాతంత్ర్యం 75 వసంతాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా స్వాతంత్ర్య పోరాట ఆకాంక్షలు నెరవేరాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం అధ్యక్షులు వి. కృష్ణయ్య పేర్కొన్నారు.శనివారం సాయంత్రం స్థానిక యుటిఎఫ్ హోంలో రఘుపతి వేంకటరత్నం నాయుడు (%=ఎచీ%) స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో "భారత స్వాతంత్ర్య పోరాటం - నేటి కర్తవ్యం" అనే అంశంపై సదస్సు నిర్వహించారు. యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి జి. ప్రభాకర వర్మ అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో కృష్ణయ్య ముఖ్య వక్తగా ప్రసంగించారు. ఎన్నో త్యాగాలు, ఎన్నెన్నో పోరాటాలతో మన దేశానికి స్వాతంత్ర్యం సాధించుకోవడం జరిగిందన్నారు. ప్రస్తుత కేంద్ర పాలకులు ఆజాదీ కా అమృత మహోత్సవం అంటున్నారని, అయితే 75 సంవత్సరాల స్వతంత్ర్య భారతంలో అమృతం ఎవరికి దక్కిందో పరిశీలించాలన్నారు. కొన్ని రంగాల్లో దేశం గణనీయమైన అభివృద్ధి సాధించినా మానవాభివృద్ధి సూచికలో రోజురోజుకూ వెనుకబడి పోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. లక్షల మంది ప్రాణ త్యాగాలు చేసి, జైళ్లు, నిర్బంధాలు ఎదుర్కొని ఉద్యమం సాగించారని పేర్కొన్నారు. కాంగ్రెస్ స్వాతంత్ర్య పోరాటానికి నాయకత్వం వహించినా అనేక సంస్థలు ఈ ఉద్యమ స్రవంతి లో నిలిచాయన్నారు. కమ్యూనిస్టు పార్టీ అశేష మైన త్యాగాలు చేసిందన్నారు. కార్మిక వర్గం, రైతాంగం, విద్యార్థులు, మహిళలు, రచయితలు, కళాకారులు పెద్ద ఎత్తున బ్రిటిష్ సామ్రాజ్యవాదాన్ని ఎదిరించి పోరాడారని చెప్పారు. ఆర్ఎస్ఎస్ సంస్థ ఆనాడు బ్రిటిష్ పాలకులకు అడుగడుగునా సహకరించారని విమర్శించారు. వారి వారసులు నేడు దేశాన్ని పాలిస్తూ భారత రాజ్యాంగాన్ని నీరుగార్చే విధంగా ప్రవర్తిస్తున్నారని విమర్శించారు. దేశంలో ఎన్ని తేడాలున్నా మనమంతా భారతీయులమే అనే గొప్ప భావన స్వాతంత్ర్య పోరాటం కల్పించిందన్నారు. ఆ స్ఫూర్తితో నేటి తరం ఈ స్వాతంత్ర్యాన్ని కాపాడుకుంటూ సామాజిక ఆర్థిక సమానత్వం సాధించే దిశగా సాగిపోవాలన్నారు.అంబేడ్కర్ ఉద్యమ సీనియర్ నేత అయితాబత్తుల రామేశ్వంరావు మాట్లాడుతూ రఘుపతి వేంకటరత్నం నాయుడు కృషిని వివరించారు.ఈ సదస్సులో సిఐటియు అఖిల భారత ఉపాధ్యక్షురాలు జి. బేబి రాణి, యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి టి.రవి చక్రవర్తి లు పాల్గొన్నారు.ఆర్.జయప్రకాష్ ఆహ్వానము పలుకగా చెక్కల రాజ్ కుమార్ వందన సమర్పణ చేశారు.దారపురెడ్డి సత్యనారాయణ, దూలపల్లి అర్జున్,దుర్గాదేవి,వీరబాబు బృందం ఆలపించిన గీతాలు అలరించాయి..

## భారత్ టాలెంట్స్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లోకి 75 అడుగుల కరెన్సీ ఇండియా మాప్



**అమలాపురం,మేజర్‌న్యూస్:** అమలాపురం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఉద్యోగి ఐ.రవి సుబ్రహ్మణ్యం 75 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా ఇండియా కరన్సీ ఉపయోగించి తయారు చేసిన 75 అడుగుల ఇండియా మాప్ భారత్ టాలెంట్స్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ లో స్థానం సంపాదించింది.

స్థానిక ఎస్. కె. బి. ఆర్. కాలేజీ ఆవరణలో బుక్ చీఫ్ ఎడిటర్ డాక్టర్ హిత్ ఆధ్వర్యంలో న్యాయనిర్ణేతలు శ్యామ్ జాదుగర్, కాశిన అన్నపూర్ణ లు పరిశీలించి రికార్డ్ ధృవీకరణ పత్రాన్ని సుబ్రహ్మణ్యం కు అందచేసారు.

# ఫ్యాక్టరీ నిర్మాణానికి వ్యతిరేకంగా

నిరసన వ్యక్తం చేస్తున్న సిపిఎం పార్టీ



**పెద్దాపురంరూరల్,మేజర్‌న్యూస్:** పెద్దాపురం మండలం చినబ్రహ్మదేవం గ్రామ సరిహద్దు, మర్రిపూడి గ్రామ పంచాయతీ పరిధిలో గోదావరి బయో మెడికల్ వేస్టేజ్ ప్లాంట్ నిర్మాణాన్ని నిలుపుదల చేయాలని నిరసన వ్యక్తం చేస్తున్న ప్రజలకు మద్దతుగా కాకినాడ జిల్లా సిపిఎం పార్టీ కార్యవర్గ సభ్యులు కరణం ప్రసాద్, పెద్దాపురం మండల సిపిఎం కార్యదర్శి నీలపాల సూరిబాబు, కంచుమర్తి కాటంరాజు నిరసన కార్యక్రమాలు చేస్తున్న ప్రాంతానికి ఆదివారం వెళ్ళి మద్దతు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2017 నుండి ఈ ప్రాంత ప్రజలు ఈ నిర్మాణాన్ని నిలుపుదల చేయవలసినదిగా కోరుతున్నా, అడ్డదారుల్లో అనుమతి తెచ్చుకుని, ఫ్యాక్టరీ యాజమాన్యం నిర్మాణాలకు సన్నాహాలు చేస్తుందని, ప్రజల అభిప్రాయానికి మద్దతు తెలియజేస్తున్నా మన్నారు. న్యాయస్థానాలు, ప్రజాప్రతినిధులు ప్రజలకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి గోదావరి బయో మెడికల్ వేస్టేజ్ ఫ్యాక్టరీ నిర్మాణాన్ని నిలుపుదల చేయాలని, లేని పక్షంలో ప్రజలు చేపడుతున్న సమైఖ్య పోరాటానికి మద్దతుగా సిపిఎం పార్టీ పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపట్టడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మర్రిపూడి ఉప సర్పంచ్ మేడిది చక్రం, ఆచంట సోమరాజు, ఆచంట గంగ, నల్లల నాగేంద్రబాబు, కంచుమర్తి శ్రీను, ప్రజలు పాల్గొన్నారు.




PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO. 22, DOOR NO. 8-2- 293/82/A/22, ROAD NO. 5, JUBILEE HILLS, HYDERABAD-33, TELANGANA. PRINTED AT SPR PRINTING PRESS, D.NO 6-124, SAIBABA PUNTHA ROAD,BUCHIYYA NAGAR,PIDIMGOYYA GRAM PANCHAYAT, RAJAMHENDRAVARAM-A.P. PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD., D.NO 6-124, SAIBABA PUNTHA ROAD,BUCHIYYA NAGAR,PIDIMGOYYA GRAM PANCHAYAT, RAJAMHENDRAVARAM- A.P.EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/27341.